క్లుప్తంగా

మంత్రిని కలిసిన జెడ్పీటీసీ



మంత్రి కేటీఆర్‌కు మొక్క అందజేస్తున్న అవినాశ్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి

షాబాద్: ఇటీవల విదేశీపర్యటన ముగించుకుని వచ్చిన మంత్రి కేటీఆర్‌ను జెడ్పీటీసీ సభ్యుడు అవినాశ్‌రెడ్డి, పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి మంగళవారం ప్రగతిభవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టానికి నిర్వహించే కార్యక్రమాలు బాగున్నాయని మంత్రి వారికి కితాబిచ్చారు.

వర్గీకరణ బిల్లుకు డిమాండ్



ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొందుర్గు: ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరణ చేసేందుకోసం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి చిన్నోళ్ల అనంతయ్య మాట్లాడుతూ.. మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఈ నెల 18 నుంచి జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, రత్నాకర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజమహేంద్ర వర్మ

షాబాద్: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్పీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి రాజమహేంద్రవర్మ, అసెంబ్లీ అధ్యక్షుడు చందు కోరారు. మంగళవారం వారు వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్తి, మొక్కజొన్న, కంది, కూరగాయలు, పూలు తదితర పంటలను అధికారులు పరిశీలించి రైతులకు పరిహారం అందేలా చూడాలన్నారు. ఎకరాకు రూ.20వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఎస్పీ చేవెళ్ల అసెంబ్లీ ఉపాధ్యక్షుడు శ్రీశైలం, మండల అధ్యక్షుడు వెంకటేశ్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, కృష్ణ యాదవ్ తదితరులున్నారు.

కాంట్రాక్టర్ల డబ్బులు విడుదల చేయాలి

పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్



మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బాబర్‌ఖాన్

షాద్‌నగర్: కాంట్రాక్టర్లకు ఇచ్చిన చెక్కులకు సంబంధించిన నగదు వెంటనే విడుదల చేయాలని పీసీసీ సభ్యుడు, మాజీ ఉప సర్పంచ్ బాబర్‌ఖాన్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మున్సిపల్ మేనేజర్ నయూంషాఖాద్రీకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాబర్ ఖాన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు ముగిశాయి. గతేడాది అక్టోబర్, నవంబర్‌లో ఇచ్చిన చెక్కులు ఎస్‌టీఓ కార్యాలయంలో సమర్పించినా నేటికీ నగదు చెల్లించడం లేదన్నారు. 2023 ఫిబ్రవరి, మార్చి చెక్కులు విడుదల అయ్యాయని, మరికొన్ని జారీ చేయలేదని అన్నారు. చెక్కులను ఇచ్చినా నగదు ఎందుకు విడుదల చేయడంలేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కమీషన్లు తీసుకొని చెక్కులు విడుదల చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయమై అధికారులు పూర్తిగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు పనులు చేపడుతున్న డబ్బులు రాకపోవడంతో వారు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంజూరు చేసిన చెక్కులకు నగదు విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జగన్

ఆమనగల్లు: కాంగ్రెస్ పార్టీ ఆమనగల్లు మండల అధ్యక్షుడిగా మాలెపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ జగన్ నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణారెడ్డికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు.

సమ్మెకు సంపూర్ణ మద్దతు

- ప్రభుత్వం అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్



షాద్‌నగర్: సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, మద్దతు తెలిపిన నేతలు



చేవెళ్ల: మాట్లాడుతున్న దేవేందర్

షాద్‌నగర్: అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పట్టణంలో చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సమ్మెకు సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ.. ఏళ్ల నుంచి అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్లను పరిష్కరించండంలో నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లుగా నిర్ణయించి నెలకు రూ.26 వేతనం చెల్లించాలని, రూ.5లక్షల ప్రమాద బీమా, ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ అంగన్‌వాడీలుగా గుర్తిసూ ప్రకటించిన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి చదివిన హెల్పర్లకు పదోన్నతి కల్పించాలని, సీనియారిటీని బట్టి వేతనంలో వ్యత్యాసం ఉండాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలను నిర్మించి అందులో మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఆరోగ్య లక్ష్మి కింద పిల్లలకు మెనూ చార్జీలను పెంచాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు ఆసరా, కల్యాణలక్ష్మి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలతో సమానం అంగన్‌వాడీ కేంద్రాలకు ఎండా కాలంలో వేసవి సెలవులు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతాలు, శ్రీదేవి, జయగౌడ్, జయమ్మ, నాగజ్యోతి, పద్మ, పుష్ప, రత్నమ్మ, తులసి, నిర్మల, మమత, చంద్రకళ, మల్లేశ్వరీ, సంగీత, శారద, మంజుల తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులు దుర్మార్గం

చేవెళ్ల: సమస్యల పరిష్కరం కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వం బెదిరించడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, అంగనావాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద రెండవ రోజు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు మద్దతుగా నిలిచి మాట్లాడారు. రాష్ట్రంలో 70వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. వీరు 48ఏళ్లుగా ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్నారని చెప్పారు. వారి డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. ఉద్యోగభద్రత కల్పించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్వప్న, ప్రవీణ, చంద్రకళ, పద్మారాణి, గిరిజ, సౌభాగ్య, భాగ్యమ్మ, కల్పన, ప్రేమలత, పద్మావతి తదితరులు ఉన్నారు.

రెగ్యులరైజ్ చేసే వరకు సమ్మె

కేశంపేట: తమ డిమాండ్ల సాధన కోసం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి రూ.26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హత కలిగిన వారికి ప్రమోషన్లను కల్పించాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. అనంతరం వారు తహసీల్దార్ అజీంఅలీకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, సుమల్య, శశికళ, ప్రేమలత, వినోద, వినోదిని, స్వప్న, ఈశ్వరీబాయి, రంగమ్మ, సుమతి తదితరులు పాల్గొన్నారు.

48 ఏళ్లుగా ఇబ్బందులు

కొందుర్గు: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడి టీచర్లు, సహాయకులు మంగళవారం దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. 48ఏళ్లుగా ప్రభుత్వాలకు ఊడిగం చేస్తున్నా అంగన్‌వాడి కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి గోపాల్, నాయకులు యామిని, సువర్ణ, రజియా, మన్నెమ్మ, వీణ, శారద, రామచంద్రమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కొత్తూరు: అంగన్‌వాడీ వర్కర్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు సాయిబాబా డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. అంగన్‌వాడీల డిమాండ్‌లను పరిష్కరించకుంటే విడతల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు ఇందిరా, అనితా, గిరిజ, చంద్రకళ, రజినా, స్వరూప, రత్నమ్మ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట: సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



కొందుర్గు: దీక్ష చేస్తున్న అంగన్‌వాడి టీచర్లు



కొత్తూరు: సమ్మెలో పాల్గొన్న సాయిబాబా

ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: నిరుద్యోగుల కోసం బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నిరసన దీక్ష చేపడుతున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి మరిచారని విమర్శించారు. నిరుద్యోగ భృతి ఇస్తామని, ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేస్తామని చెప్పి యువతను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా షాద్‌నగర్ పరిధిలో నిర్మించ తలపెట్టిన లక్ష్మీదేవునిపల్లి ప్రాజెక్టును ప్రభుత్వం నేటి వరకు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున సీఎం కేసీఆర్ ప్రజలను మరోమారు మోసం చేసేందుకు గృహలక్ష్మీ పథకాన్ని చేపడుతోందన్నారు. ఈ నియంతృత్వ పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు అశోక్‌గౌడ్, వెంకటేష్‌గుప్తా, మిథున్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మోహన్‌సింగ్, రుషికేష్, శ్రీశైలం, కుర్మయ్య, సుధాకరప్ప, సాయిబాబ, నర్సింహ, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి

చేవెళ్ల అభ్యర్థిత్వంపై పునరాలోచించండి

- కేఎస్ రత్నంకు టికెట్ ఇస్తే గెలుపు ఖాయం
- బీఆర్ఎస్ తిరుగుబాటు నాయకులు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు

శంకర్‌పల్లి: చేవెళ్ల టికెట్ ఎమ్మెల్యే కాలె యాదయ్యకు కేటాయించండపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పునరాలోచించాలని బీఆర్ఎస్ తిరుగుబాటు నాయకులు కోరారు. మంగళవారం శంకర్‌పల్లిలోని బద్దం సురేందర్‌రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అవినీతి, కుటుంబ పాలన సాగిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ కేటాయిస్తే చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ ఓడిపోవడం ఖాయమన్నారు. పార్టీలో పనిచేసే వారికి కాకుండా రియల్ వ్యాపారులకు కొమ్ముగాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిలిస్తే పలికే నేతగా ఉన్న మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నంకు బీఆర్ఎస్ టికెట్ కేటాయిస్తే చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీర్ల నర్సింహ, రాయదుర్గం పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాట్న నర్సింహ, పిల్లిగుండ్ల ఉప సర్పంచ్ ధరణి ఐలయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నర్సింలు, మోకిల ఎంపీటీసీ మాజీ సభ్యుడు యాదయ్య, బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు సామయ్య పేర్కొన్నారు, శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాసానిగూడ మాజీ సర్పంచ్ బుచ్చయ్య, మాజీ డైరెక్టర్ అబ్బు, చందిప్ప మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బయన్న, రవినాయక్, సింహం రాజు, శివకుమార్, మల్లేష్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

రాజేంద్రనగర్ జోనల్ క్రీడల అధికారి బాలస్వామిరెడ్డి

మొయినాబాద్‌రూరల్: క్రీడలతో శారీరక దృఢత్వం పెరుగుతుందని రాజేంద్రనగర్ జోనల్ క్రీడల అధికారి బాలస్వామిరెడ్డి అన్నారు. మంగళవారం అమ్డాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో రాజేంద్రనగర్ జోనల్ హెచ్‌జీఎఫ్ ఖో-ఖో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొయినాబాద్, శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట మండలాల నుంచి 82 టీమ్‌లు పాల్గొన్నాయి. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం బాలస్వామిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింహాచారి, గోపికృష్ణారెడ్డి, హెచ్ఎం కల్పన, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, స్వరూప, మంజుల, సంజీవన్, కుమార్, అరుణ, పీఈటీ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దళితుల బతుకులు దుర్భరం

ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్

షాద్‌నగర్‌రూరల్: సీఎం కేసీఆర్ పాలనలో దళితుల బతుకులు దుర్భరంగా మారాయని ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని వనస్థలిపురంలో నిర్వహించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర స్థాయి సమ్మేళనానికి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో రాజు, నర్సింలు, నర్సింహ తరలివెళ్లారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

యాచారం: ఎన్నికల దృష్ట్యా ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎస్ఐ వెంకటనారాయణ మంగళవారం పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తమ్మలోనిగూడ, చింతపట్ల తదితర గ్రామాల్లోని గతంలో ఎన్నికల కోసం ఉపయోగించిన ప్రభుత్వ పాఠశాలల భవనాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యం, వాహనాల రాకపోకలకు రోడ్డు మార్గం తదితర సౌకర్యాలను పరిశీలించారు. అదే విధంగా ర్యాంపులను కూడ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ఎంపీపీ రవీందర్‌యాదవ్



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ

కేశంపేట: గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి మరోమారు సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని ఎంపీపీ ఎల్లనమోని రవీందర్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని వేములనర్వ, చింతకుంటపల్లి, సుందరపురం గ్రామాల్లో సీసీ రోడ్లు, వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లుగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం చింతకుంటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త అజాంఖాన్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయన్ను పరామర్శించారు. అనంతరం బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వేములనర్వ, చింతకుంటపల్లి, సుందరపురం, కేశంపేట, కొత్తపేట, బైర్కాన్‌పల్లి గ్రామాల సర్పంచులు మంజుల, పార్వతమ్మ, రాములు నాయక్, వెంకట్‌రెడ్డి, నవీన్‌కుమార్, వైస్ ఎంపీపీ అనురాధ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నర్సింగ్‌రావు, మల్లేశ్ యాదవ్, యాదగిరిరావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సమన్యాయం

పీసీసీ ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్



బీఎల్‌ఓలతో మాట్లాడుతున్న శంకర్

షాద్‌నగర్ రూరల్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగులకు సమన్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్, అయ్యవారిపల్లి, కిషన్‌నగర్ గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్‌లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కలుసుకున్నారు. బీఎల్ఏలు పనితీరు ఓటరు జాబితాలో చే ర్పులు, మార్పుల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వయోజనులను గుర్తించి ఓటు నమోదు చేయించాలన్నారు. ఆయన వెంట బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్, రాజు, మల్లారెడ్డి, శేఖర్, ముబారక్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మలయాల స్వామి ఆశ్రమ నిర్వాహకులు దయానంద్‌స్వామి ఆధ్వర్యంలో చతుర్మాస వ్రతం నిర్వహించారు. ఈ వ్రతం ముగింపు సందర్భంగా నిర్వహించిన యాగంలో శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారం సుదర్శన్, నాయకులు శేఖర్, ముబారక్‌అలీ, గంగనమోని సత్తయ్య, మల్లారెడ్డి, అశోక్, సీతారాం, మాణిక్‌భాష, నవీన్, మాధవులు, చెన్నప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

'విజయ భేరి'ని విజయవంతం చేద్దాం

కొందుర్గు: ఈ నెల 17న నిర్వహించ తలపెట్టిన విజయ భేరి సభను విజయవతం చేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం ఆయన మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మబలిదానులు చూసి చలించి రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ ఈ సభకు విచేస్తున్నారని వివరించారు. ఈ సభతో ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకునేలా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, నరేందర్, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, రామస్వామి, రమేష్, రామచంద్రయ్య, ఇస్తారయ్య, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

సమస్యలు తీరని సమావేశాలెందుకు?

ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్‌లు



నేలపై కూర్చుని నిరసన తెలుపుతున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు

కొందుర్గు: తమ సమస్యలు తీరని సమావేశాలు ఎందుకని పలు గ్రామాల సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశం వేదిక ఎదుట నేలపై కూర్చుని నిరసన తెలిపారు. జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యాదమ్మ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు వినిపించారు. ఎంపీఓ విజయ్‌కుమార్ పాల్ పంచాయతీల అభివృద్ధిపై మాట్లాడుతుండగా సర్పంచ్‌లు భూపాలచారి, యాదయ్య, లక్ష్మీసుధ, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రజిత తదితరులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భూపాలచారి మాట్లాడుతూ... నిధులు విడుదల చేయకపోవడంతోపాటు కేంద్రం నుంచి వచ్చే నిధులను దారి మళ్లించడం ఏమిటని ప్రశ్నించారు. సర్పంచ్‌లు బంగారం తాకట్టుపెట్టి అభివృద్ధి పనులు చేశారన్నారు. మిషన్ భగీరథలో లీకేజీలే ఉన్నాయని గాలిగూడ సర్పంచ్ వాపోయారు. తమ గ్రామంలో పాఠశాల భవనం నిర్మిస్తే ఉన్న ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పంపడం బాధాకరమని చేగిరెడ్డి ఘనాపూర్ సర్పంచ్ శివ అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని ఏళ్లు గడుస్తున్నా బిల్లు లు రావడం లేదని సర్పంచ్‌లు యాదయ్య, బాబురావు, శివ వాపోయారు. చౌదరిగూడ ఆరోగ్య ఉపకేంద్రంలో, ఆయుర్వేద వైద్యశాలలో టాయిలెట్ సౌకర్యం కల్పించాలని డాక్టర్‌లు షబానా, శీల కోరారు. జెడ్పీటీసీ స్వరూప, వైస్ ఎంపీపీ ఆస్రాబేగమ్, ఎంపీడీఓ మహేశ్‌బాబు, ఎంఈఓ కిష్టారెడ్డి పాల్గొన్నారు.

చెర్ల మైసమ్మకు బోనాలు



బోనాల ఊరేగింపు

కేశంపేట: మండల కేంద్రంలో మంగళవారం చెర్ల మైసమ్మ బోనాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయం సొదమ్మకు, సాయంత్రం చెర్ల మైసమ్మకు బోనాలను సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఉత్సవాలకు ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ రవీందర్‌యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు.

అ'పూర్వ' సమ్మేళనం

మొయినాబాద్: మండల పరిధిలోని పెద్దమంగళారం జెడ్పీహెచ్ఎస్‌లో 1991-92 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వీరంతా మంగళవారం ఓ రిసార్ట్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించున్నారు.



ఉపాధ్యయులను సన్మానిస్తున్న 1991-92 బ్యాచ్ పెద్దమంగళారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు